బిజినెస్ మార్కెట్

మార్కెట్ కదలికలు

సెన్సెక్స్	నిఫ్టీ
25,330 ▲ 45	7,715 ▲ 11

బంగారం (ముంబై)

24 క్యారట్లు	28,860
22 క్యారట్లు	28,710
వెండి (కిలో)	38,435

విదేశీ మారకం (థామస్ కుక్ రేట్లు)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం	కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలర్	62.11	70.28	ఒమన్ రియాల్	160.90	183.56
ఆస్ట్రేలియా డాలర్	47.11	53.19	ఖతార్ రియాల్	16.95	19.42
బ్రహ్మైన్ దినార్	163.49	186.80	సౌదీ రియాల్	16.41	19.01
యూరో	69.89	79.11	సింగపూర్ డాలర్	44.62	52.73
జపాన్ యెన్/100	55.25	62.81	స్టెర్లింగ్ పౌండ్	89.30	101.09
కువైట్ దినార్	183.03	227.77	యూఏఈ దిర్హామ్	16.81	19.26

గోల్డ్ (తేదీ: 23.3.2016)

	హెచ్ఎల్ఎఫ్ఏ
హైదరాబాద్ 315-00	₹ 315-00
రంగారెడ్డి 315-00	₹ 315-00
మెదక్ 315-00	₹ 315-00
కరీంనగర్ 318-00	====
వరంగల్ 318-00	====
రిటైల్ ప్రైస్ 3-55	₹ 3-55

సిల్వర్ (తేదీ: 23.3.2016)

వెన్‌కాబ్	
ఫాం ధర	₹ 91.00
డ్రెస్‌డ్	₹ 146.00
స్కిన్‌లెస్	₹ 156.00

హోలీలో డ్రాగన్ కేళి



చైనా ఉత్పత్తులకు ఏటేటా పెరుగుతున్న డిమాండ్

దేశీయ గులాల్‌కు గిరాకీ కరువు: అసోచామ్

లక్నో, మార్చి 22: హోలీ.. అనగానే ఎవరికైనా గుర్తుకొచ్చేది రంగులే. కానీ ఆ రంగులు తయారీ చేసే దేశీయ వ్యాపారులు మాత్రం సంతోషంగా లేరు. చైనా ఉత్పత్తుల ముందు మనవాళ్లు తయారు చేసే రంగులు, పిచికారీలు వెలవెల బోతున్నాయి. దేశీయంగా తయారవుతున్న గులాల్‌ను కొనుగోలు చేసే వారే కరువయ్యారు. కానీ చైనా ఉత్పత్తులు మాత్రం హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయని వాణిజ్య మండలి 'అసోచామ్' సర్వే వెల్లడించింది. చైనా ఉత్పత్తులు ఆకర్షణీయంగా, వినూత్నంగా ఉండటంతోపాటు దేశీ ప్రొడక్టులకంటే 55 శాతం వరకు తక్కువ ధరకే లభిస్తుండటం ఇందుకు కారణమని అసోచామ్ సెక్రటరీ జనరల్ డీఎస్ రావత్ అన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో దేశీయ తయారీ రంగాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చాలని కేంద్రం ప్రయత్నిస్తున్నది. కానీ చైనా ఉత్పత్తుల ధాటికి దేశీయంగా చాలా రంగ కంపెనీలు విలవిలలాడుతున్నాయి. హోలీ రంగులు తయారీ చేసే పరిశ్రమలు కూడా అందులో ఒకటి. దశాబ్దాలుగా రంగులు లేదా హోలీకి సంబంధించిన ఉత్పతుల తయారీ వ్యాపారంలో ఉన్న వారు డ్రాగన్ ధాటికి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. దేశీయంగా తయారవుతున్న ఉత్పత్తుల్లో కేవలం 25 శాతమే అమ్ముడవుతున్నాయని అసోచామ్ సోషల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ నిర్వహించిన సర్వే వెల్లడించింది.

దేశంలో ఈ రంగానికి చెందిన 250 మంది తయారీదారులు, సరఫరాదారులు, వర్తకుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా అసోచామ్ ఈ సర్వేను రూపొందించింది. కస్టమర్ల నుంచి డిమాండ్ తగ్గిపోవడంతో చాలా వరకు దేశీయ ఉత్పత్తులు మార్కెట్ నుంచి కనుమరుగవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చైనా సంస్థలు రంగుల తయారీలో యాసిడ్లు, డీజిల్, ఇంజిన్ ఆయిల్, గ్లాస్ పౌడర్, మికాను వాడుతాయని.. ఇవి చర్మానికి హాని కలుగజేస్తాయని అంటున్నారు. వారు తయారీ చేసే పిచికారీల్లో కూడా ఏమాత్రం నాణ్యత లేని, పర్యావరణ హితం కాని ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తారని ఆరోపించారు. మేం మాత్రం సహజమైన, ఆర్గానిక్, చర్మానికి హాని కల్గించని రంగులనే తయారు చేస్తామని దేశీయ తయారీదారులంటున్నారు. అందువల్లే ధర కూడా చైనా ఉత్పత్తుల కంటే కాస్త ఎక్కువగా ఉంటుందన్నారు. అసోచామ్ అంచనాల ప్రకారం.. దేశంలోని 5000 రంగుల తయారీదారులు ఏటా 5 లక్షల కేజీల గులాల్‌ను తయారు చేస్తారు. అందులో 2 లక్షల కిలోలు కేవలం ఉత్తరప్రదేశ్‌లోనే వినియోగమవుతున్నది.

వచ్చే మార్చిలో పోస్టాఫీస్ పేమెంట్ బ్యాంక్

- కేంద్ర టెలికం మంత్రి రవి శంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ, మార్చి 22: ప్రభుత్వరంగ సంస్థ పోస్టాఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటవుతున్న పేమెంట్ బ్యాంక్ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నది. ఈ విషయాన్ని కేంద్ర టెలికం మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. పోస్టాఫీస్ పేమెంట్ బ్యాంక్ సేవలు అందించడం వల్ల బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, ఇప్పటికి కేవలం ప్రాథమిక అనుమతులు మాత్రమే లభించాయని, క్యాబినెట్ భేటీ తర్వాత పూర్తి స్థాయిలో అనుమతించే అవకాశం ఉందని ఆయన అన్నారు. పోస్టాఫీస్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి 60 అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని, ముఖ్యంగా బీమా, బ్యాంకింగ్, ఇతర విషయాల్లో థర్డ్ పార్టీనర్ డెలివరీ కోసం దేశీయ కార్పొరేట్ దిగ్గజాలు కూడా ఆసక్తి కనబరుస్తున్నాయని టైమ్స్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసిన డిజిటల్ ఇండియా సమ్మిట్‌లో మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో కోర్-బ్యాంకింగ్ సేవలు అందించడంలో పోస్టాఫీస్ అత్యధిక నెట్‌వర్క్ కలిగివున్నది. 2014లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో కేవలం 230 పోస్టాఫీసులు మాత్రమే కోర్ బ్యాంకింగ్ పరిధిలోకి ఉండగా, ప్రస్తుతం ఈ సంఖ్య 20,494కి చేరుకుందని ఆయన చెప్పారు. కోర్ బ్యాంకింగ్ సేవలందించే పోస్టాఫీస్ బ్రాంచీలు ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల సంఖ్యను మించడం గర్వంగా ఉందన్నారు. వచ్చేనెల చివరినాటికి ఏటీఎంల సంఖ్యను 850కి పెంచుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు.

55.26 లక్షల కోట్లకు ప్రభుత్వ అప్పులు

న్యూఢిల్లీ, మార్చి 22: గత ఏడాది డిసెంబర్ చివరినాటికల్లా కేంద్ర ప్రభుత్వంపై రుణ భారం రూ.55.26 లక్షల కోట్లకు చేరుకుంది. అంతక్రితం త్రైమాసికంలో (సెప్టెంబర్ చివరినాటికి) నమోదైన 53.66 లక్షల కోట్లతో పోలిస్తే 3 శాతం పెరిగింది. కేంద్ర ఆర్థిక శాఖ తాజాగా విడుదల చేసిన త్రైమాసిక రుణ నిర్వహణ నివేదిక ప్రకారం.. మొత్తం ప్రభుత్వ రుణాల్లో దేశీయంగా సేకరించిన అప్పులు వాటా సెప్టెంబర్ చివరినాటికి 92 శాతంగా ఉండగా.. డిసెంబర్ ఆఖరికల్లా 92.2 శాతానికి పెరిగింది. అలాగే సెక్యూరిటీల జారీ ద్వారా సేకరించిన రుణాల వాటా 85.3 శాతం నుంచి 85.7 శాతానికి చేరుకుంది. డిసెంబర్ చివరినాటికి ప్రభుత్వం దేశీయ రుణ బకాయిలు రూ.50.97 లక్షల కోట్లకు (జీడీపీలో 37.2 శాతం) చేరుకున్నాయి. సెప్టెంబర్ 2015 నాటికి జీడీపీలో ఈ వాటా 37.1 శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ముగిసిన మూడు త్రైమాసికాల్లో (ఏప్రిల్-డిసెంబర్) ప్రభుత్వం స్థూలంగా సేకరించిన రుణాల మొత్తం రూ.5.01 లక్షల కోట్లు. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 83.5 శాతానికి సమానం.

ఆధార్‌తో 9.39 కోట్ల జన్‌ధన్ ఖాతాల అనుసంధానం

- కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా

న్యూఢిల్లీ, మార్చి 22: దేశంలో ఇప్పటివరకు 9.39 కోట్ల జన్‌ధన్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. పేద ప్రజలకు సబ్సిడీ ప్రయోజనాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకే జమచేసే ఉద్దేశంతో కేంద్రం ఈ ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుతం కేంద్రం గ్యాస్ సబ్సిడీతోపాటు పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన సబ్సిడీని లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లో జమచేస్తున్నది. త్వరలోనే యూరియా సబ్సిడీని కూడా నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని యోచిస్తున్నది.

అటల్ పెన్షన్ పథక నిబంధనల్లో మార్పులు

న్యూఢిల్లీ, మార్చి 22: దేశంలోని అసంఘటిత రంగ కార్మికులకు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ పథకంలో స్వల్ప సవరణలు చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. ఈ పథకంలో చేరినవారు ఒకవేళ అకాలంగా మరణించిన పక్షంలో అతని లేదా ఆమె దాంపత్య భాగస్వామి మిగతా కాలానికి చెల్లింపులు జరిపే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తద్వారా వారికి కూడా 60 ఏండ్ల నుంచి మిగతా జీవిత కాలంపాటు ఫించను లభించనుంది. తొలుత పథకంలో చేరిన వ్యక్తితోపాటు అతడు లేదా ఆమె జీవిత భాగస్వామి కూడా మరణిస్తే నామినీకి 60 ఏండ్ల వయసు వచ్చే వరకు జమచేసిన సొమ్ము దక్కనుంది.

ఈసారి బ్రిక్స్ సమావేశాలు భారత్‌లో

- గోవా వేదికగా అక్టోబర్‌లో..

న్యూఢిల్లీ, మార్చి 22: ఈసారి బ్రిక్స్ సమావేశాలకు భారత్ ఆధిత్యమివ్వబోతున్నది. అక్టోబర్ 15-16 తేదీల్లో గోవా వేదికగా 8వ బ్రిక్స్ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్ తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించిన లోగో, వెబ్‌సైట్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భారత్‌లో బ్రిక్స్ సమావేశాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, గ్రూపులోని సభ్య దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతోపాటు ఇతర వాటిపై కూడా చర్చించనున్నట్లు తెలిపారు. ఐదు దేశాలకు చెందిన కల్చర్స్‌తో రూపొందించిన ఈ లోగో మధ్యలో 'నమస్తే' అని సంప్రదాయ బొమ్మ ఉండనున్నది. ఆర్థిక వృద్ధిరేటును పెంచేవిధంగా బ్రిక్స్ సమావేశాల్లో కీలక నిర్ణయం తీసుకోవడంతోపాటు ఆయా దేశాల్లో అమలవుతున్న సంస్కరణల అమలు తీరుపై క్షణ్ణంగా చర్చించనున్నారు. లోగోను రూపొందించిన వ్యక్తికి మంత్రి రూ.50 వేల రివార్డును మంత్రి అందజేశారు. బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షాణాఫ్రికాలు సభ్య దేశాలుగా ఉన్నాయి.

రాంకీ నుంచి లగ్జరీ విల్లా ప్రాజెక్టు

'ట్రాంక్విల్లాస్' పేరుతో ప్రారంభం ■ విల్లా కనీస ధర రూ.1.80 కోట్లు

ట్రాంక్విల్లాస్‌ను ప్రారంభించి వివరాలు వెల్లడిస్తున్న రాంకీ డైరెక్టర్ నందకిషోర్

కొండాపూర్, మార్చి22 : విలాస నివాసం కోరుకునేవారికి నాణ్యమైన సేవలను అందించేందుకు మరో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని రాంకీ డైరెక్టర్ నందకిషోర్ తెలిపారు. 'ట్రాంక్విల్లాస్' పేరుతో విల్లా ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న చేయూత ఎంతో అద్భుతమన్నారు. ప్రభుత్వ ఖజానాకు రియల్ ఎస్టేట్ రంగం నుండి 2 శాతం ఆదాయం చేకూరుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో పద్ధతి కూడా చాలా బాగుందన్నారు. టీఎస్‌పీఏ సమీపంలోని కిస్మత్‌పూర్ సమీపంలో చేపట్టిన ట్రాంక్విల్లాస్ ప్రాజెక్ట్‌ను 17 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నామని, ఎకరాకు కేవలం 6 విల్లాలే ఉంటాయని తెలిపారు. నగరానికి కొద్దిపాటి దూరంలో పల్లెటూరి వాతవరణంతో కూడిన ఈ విల్లాల మధ్యలో రెండు పార్కులను, ఇండోర్ గేమ్స్‌తో పాటుగా స్విమ్మింగ్‌పూల్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 330 నుండి 400 గజాల విస్తీర్ణంలో ఉండే ఈ విల్లాల ప్రారంభ ధర రూ.1.80 కోట్లని తెలిపారు. ట్రాంక్విల్లాస్ బ్రోచర్‌ను ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యనారాయణ రావు, ఐడియల్ గ్రూప్ ఆఫ్ సంస్థల చైర్మన్ సదానందరెడ్డి, రాంకీ డైరెక్టర్లు రమేష్‌రెడ్డి, అపర్ణ అలే, అపర్ణ, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐటీ డేటా ఆధారంగా గ్యాస్ సబ్సిడీ కోత!

- సంకేతాలిచ్చిన పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, మార్చి 22: అధిక ఆదాయ వర్గాలు స్వచ్ఛందంగా వంటగ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చినా.. స్పందన నామమాత్రంగానే ఉంది. ఇప్పటివరకు గ్యాస్ సబ్సిడీ వదులుకున్న వారిలో రూ.10 లక్షల కంటే అధిక వార్షికాదాయం కలిగిన వారి వాటా కేవలం 3 శాతమే. ఈ నేపథ్యంలో గ్యాస్ సబ్సిడీల్లో కోత పెట్టేందుకు ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు సమర్పించే పన్ను రికార్డుల డేటాను ఉపయోగించుకోనున్నట్లు పెట్రోలియం మంత్రి సంకేతాలిచ్చారు. వార్షిక ఆదాయం రూ.10 లక్షలకు మించిన వారిలో ఇంకా ఎందరు గ్యాస్ సబ్సిడీ వదులుకోలేదన్న దిశగా వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎందుకంటే ఏటా పది లక్షలకు పైగా ఆదాయం ఆర్జిస్తున్నవారికి గ్యాస్ సబ్సిడీలో కోత పెడుతూ గతేడాది డిసెంబర్ 28న కేంద్రం నిర్ణయం తీసుకుంది.

వచ్చే ఆరేండ్లలో చమురు దిగుమతులను 10% తగ్గిస్తాం..

న్యూఢిల్లీ, మార్చి 22: దేశీయంగా చమురు ఉత్పత్తి పెంచుకోవడంతోపాటు ఇంధన పొదుపు, ప్రత్యామ్నాయ వనరులను పెంచుకోవడంపై ప్రభుత్వం దృష్టిపెట్టనుందని పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. తద్వారా వచ్చే ఆరేండ్లలో ఇంధన దిగుమతులను 10 శాతం తగ్గిస్తామని మంగళవారం జరిగిన ఓ సమావేశంలో ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2013-14 చివరినాటికి ఇంధన వినియోగంలో దిగుమతుల వాటా 77 శాతంగా నమోదైంది. 2022కల్లా ఈ వాటాను 66 శాతానికి తగ్గించుకోవాలని గత ఏడాది మార్చిలో ప్రధాని లక్ష్యాన్ని మోదీ నిర్దేశించారు. అయితే 2015 మార్చి చివరినాటికి ఇంధన దిగుమతుల వాటా 78.5 శాతానికి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరినాటికి 83.1 శాతానికి చేరుకుంది.

ఐఫోన్ ఎస్ఈ ధర 39 వేలు

- వచ్చేనెల 8న దేశీయ మార్కెట్లోకి ఎంట్రీ

న్యూఢిల్లీ, మార్చి 22: ఆపిల్ కంప్యూటర్స్ తాజాగా విడుదల చేసిన ఐఫోన్ స్పెషల్ ఎడిషన్(ఎస్ఈ) వచ్చేనెల 8 నుంచి దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నది. ఈ మొబైల్ ధరను రూ.39 వేలుగా సంస్థ నిర్ణయించింది. గత మోడళ్లతో పోలిస్తే ఈ మొబైల్ కాస్త ధర ఎక్కువే. చిన్న హ్యాండ్‌సెట్ల అమ్మకాలు భారీగా పుంజుకుంటున్న భారత్, చైనా వంటి దేశాల్లో మార్కెట్ వాటాను పెంచుకోవడానికి ఈ మొబైల్‌ను విడుదల చేసింది. నాలుగు అంగుళాల తాకేతెర కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్లో ఏ9 ప్రాసెసర్, ఫింగర్‌ప్రింట్ స్కానర్, 12 మెగాపిక్సెల్ ఐసైట్ కెమెరా, లైవ్ ఫోటోస్, యాపిల్ పే వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఆన్‌లైన్ మార్కెట్లో లభ్యమవుతున్న రూ.25 వేల ధర కలిగిన ఐఫోన్ 5ఎస్, రూ.32 వేల విలువైన ఐఫోన్ 6తో పోలిస్తే స్పెషల్ ఎడిషన్ ధరనే అధికం.

వ్యవసాయ వృద్ధితోనే పేదరిక నిర్మూలన

- కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



మంగళవారం నాబార్డు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ, నాబార్డు చైర్మన్ హర్షకుమార్

ముంబై, మార్చి 22: భారత్ పేదరికం సమస్య నుంచి బయటపడటంతోపాటు స్థూల జాతీయోత్పత్తి(జీడీపీ) పుంజుకోవాలంటే వ్యవసాయ రంగం శరవేగంగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే కీలకమని ఆయన పేర్కొన్నారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై (పీఎంఎఫ్‌బీవై) ముంబైలోని నాబార్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటికే వరుసగా రెండేండ్లు వరణుడు నిరాశపర్చాడని, ఈ ఏడాదిలో కూడా వర్షాలు సరిగా కురవకపోతే దేశానికి పరీక్షే అని అన్నారు. ఖరీఫ్ సాగుకు బీమా ప్రయోజనం కల్పించేందుకు ఏప్రిల్ నుంచి పీఎంఎఫ్‌బీవైని యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. రైతులను కరువు సంక్షోభం నుంచి కాపాడటంతోపాటు ఆత్మహత్యలను అరికట్టే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టింది. గతంలో ప్రవేశపెట్టిన పంట బీమా పథకాలు పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోయాయని జైట్లీ అన్నారు. కానీ తాజాగా ప్రవేశపెట్టిన పీఎంఎఫ్‌బీవై వాటన్నిటికంటే భిన్నమైన పథకమన్నారు. గత బీమా పథకాలు కేవలం రైతు బ్యాంకు నుంచి తీసుకున్న రుణానికే కవరేజీ కల్పించేవని, పీఎంఎఫ్‌బీవైని రైతును కూడా ఆపత్కర పరిస్థితుల నుంచి గట్టెక్కించేలా రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకంలో రైతులు నామమాత్రపు బీమా ప్రీమియం చెల్లించడం ద్వారా అధిక మొత్తంలో పరిహారం పొందేందుకు వీలుంటుందన్నారు. సాగు అవసరాల కోసం బ్యాంకు నుంచి రుణాలు తీసుకునే రైతులు కేవలం 20 శాతమేనని, వచ్చే మూడేండ్లలో ఈ వాటాను 50 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎస్‌కే పట్టనాయక్ అన్నారు.

పీఎంఎఫ్‌బీవై క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యమైతే జరిమానా

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్లెయిమ్‌లను పరిష్కరించడంలో జాప్యం చేసిన పక్షంలో బీమా సంస్థలు పెనాల్టీ చెల్లించడాని సిద్ధంగా ఉండాలని ఆర్థిక సేవల కార్యదర్శి అంజులీ చిబ్ దుగ్గల్ హెచ్చరించారు. గత పంట బీమా పథకాలకు సంబంధించి క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్‌లలో తీవ్ర జాప్యాలు జరిగిన దృష్ట్యా కేంద్రం ఈసారి కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తున్నది.

మహీంద్రా నుంచి నువోస్పోర్ట్

- వచ్చేనెలలో అందుబాటులోకి

ముంబై, మార్చి 22: యుటిలిటీ వాహనాల తయారీలో అగ్రగామి సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా .. సరికొత్త స్పోర్ట్ యుటిలిటీ వాహనాన్ని విడుదల చేయబోతున్నది. నువో స్పోర్ట్ పేరుతో విడుదల చేయనున్న ఈ కారు వచ్చేనెల తొలివారంలో దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇంజిన్ సామర్థ్యం, ధర వివరాలు మాత్రం కంపెనీ వెల్లడించలేదు. కంపెనీ అంచనాలకు చేరుకోవడానికి నువోస్పోర్ట్ సరిపోతుందని, ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో మళ్లీ తొలి స్థానానికి చేరుకునే అవకాశం ఉందని ఎం అండ్ ఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్(ఆటోమోటివ్ డివిజన్) ప్రవీణ్ షా తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో రూ.4.5 లక్షల నుంచి రూ.25 లక్షల మధ్యలో ఎస్‌యూవీ వాహనాలు లభ్యమవుతున్నాయి. ఈ నూతన కారును చెన్నైలోని ఆర్ అండ్ డీ, డిజైనింగ్ టీమ్ రూపొందించినట్లు చెప్పారు.

పాలవ్యాపారంలోకి మహీంద్రా

న్యూఢిల్లీ, మార్చి 22: పాల వ్యాపారంలో పోటీని మరింత తీవ్రతరం చేయడానికి వ్యవసాయ ఉత్పత్తుల తయారీ దిగ్గజం మహీంద్రా సిద్ధమైంది. సబోరా బ్రాండ్‌నేమ్‌తో నాలుగు రకాల పాల ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేసినట్లు ప్రకటించింది. ఎం అండ్ ఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ గోయెంకా మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా రైతులకు మెరుగైన సేవలు అందించడంతో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ భారీగా పుంజుకున్నదని, ప్రస్తుతం నూతన సెగ్మెంట్ అయిన పాల ఉత్పత్తుల మార్కెట్ కూడా అంచనావేసిన స్థాయి కంటే అధిక వృద్ధి నమోదు చేసుకోనున్నదని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఎడల్‌వైజ్ చేతికి జేపీ మోర్గాన్ ఫండ్ వ్యాపారం!

న్యూఢిల్లీ, మార్చి 22: మరో అతిపెద్ద ఒప్పందానికి మ్యూచువల్ ఫండ్ రంగం వేదికైంది. ఎడల్‌వైజ్ అసెస్ మేనేజ్‌మెంట్.. జేపీ మోర్గాన్ మ్యూచువల్ ఫండ్ బిజినెస్‌ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. జేపీ మోర్గాన్ నికర ఆస్తులు రూ.7 వేల కోట్లకు పైమాటే. రూ.13 లక్షల కోట్ల విలువైన ఫండ్ మార్కెట్లో విదేశీ సంస్థలు తన వాటాను పూర్తి స్థాయిలో విక్రయిస్తున్నాయి. ఆర్థిక వివరాలు మాత్రం తెలియరాలేదు. విభిన్నవర్గాల ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం ఒప్పందం రూ.100 కోట్ల కంటే తక్కువగా ఉండనున్నది. ఈ ఒప్పందానికి నియంత్రణ మండళ్లు అనుమతించాల్సి ఉందని, వచ్చే నాలుగు నుంచి ఆరు నెలల్లో ఈడీల్ పూర్తికానున్నదని ఎడల్‌వైజ్ గ్రూపు సీఈవో నితిన్ జైన్ తెలిపారు. గడిచిన కొన్ని నెలలుగా దేశీయ ఫండ్ మార్కెట్ల నుంచి భారీగా విదేశీ సంస్థలు తమ వాటాను పూర్తి స్థాయిలో విక్రయిస్తున్నాయి.

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మరో అవార్డు

శంషాబాద్, మార్చి 22: జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మరో అరుదైన ఘనతను సాధించింది. స్కైట్రాక్ నిర్దేశించిన ఎయిర్‌పోర్టు నాణ్యతా ప్రమాణాల్లో 'బెస్ట్ రీజినల్ ఎయిర్‌పోర్ట్ ఇన్ ఇండియా అండ్ సెంట్రల్ ఆసియా' స్కైట్రాక్ ప్యాసింజర్స్ చాయిస్ అందుకుంది. విమానాశ్రయానికి ఈ అవార్డు రావడం ఇది వరుసగా 7వ సారి అని సోమవారం జీఎంఆర్ ఎయిర్‌పోర్టు కమ్యూనికేషన్ అధికార వర్గాలు ఓ ప్రకటనలో తెలిపారు. 2015కు గాను ఏసీఐ ప్రకటించిన ఏఎస్‌క్యూ ర్యాంకుల్లో ప్రపంచంలోని 5-15 మిలియన్ల సామర్థ్యం ఉన్న విమానాశ్రయాల్లో జీఎంఆర్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు 3వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు సీఈఓ ఎస్‌జీకే కిశోర్ మాట్లాడుతూ.. స్కైట్రాక్ సర్వేలో బెస్ట్ రీజినల్ అవార్డు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఆరంభం నుంచి ప్రతిసారీ వివిధ కేటగిరీలలో ఉత్తమంగా నిలవడం, అవార్డులు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందులో ప్రయాణికుల ప్రోత్సాహం, సిబ్బంది సమిష్టి భాగస్వామ్యం ఎంతో ఉందని తెలిపారు. ఎయిర్‌పోర్టు అంతర్జాతీయ గుర్తింపు లభించడం బ్రాండ్ హైదరాబాద్ ఇమేజ్‌కు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

వచ్చేనెలలో వండర్‌లా పార్క్ ప్రారంభం

- రూ.250 కోట్లతో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సంస్థ
- ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 22: రాష్ట్ర రాజధానిలో మరో అతిపెద్ద వినోద కేంద్రం ప్రారంభంకాబోతున్నది. ప్రముఖ ఎలక్ట్రికల్ పరికరాల తయారీ సంస్థ వీ-గార్డ్‌కు చెందిన వండర్‌లా..హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అమ్యూజ్‌మెంట్ పార్క్‌ను వచ్చేనెల చివరినాటికల్లా ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. రూ.250 కోట్ల పెట్టుబడితో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని రావిరాల వద్ద 50 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఈ పార్క్‌లో 40కిపైగా ల్యాండ్ అండ్ వాటర్ రైడ్స్‌లను ఏర్పాటు చేసినట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కే తెలిపారు. గడిచిన ఏడాదిన్నరగా అత్యున్నత ప్రమాణాలు, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా నూతన థీమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ పార్క్ కోసం విదేశాలకు చెందిన పలు ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నట్లు, ముఖ్యంగా నెదర్లాండ్స్ నుంచి దిగుమతి చేసుకున్న రికాయిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందన్నారు. ఈ పార్క్‌ను వచ్చేనెల మూడు లేక నాలుగో వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ పార్క్‌ను ప్ర